389) ధన్న్యాసి

ప॥ నీవే దయదలచుక నెమ్మి రక్షించుటగాక। యీావల గొలిచేనంటే యీాడైనవాడనా॥

చ॥ పరగ నేమైనా విన్నపము చేసుకొనేనంటే। హరి నీకు నెదురుమాటాడేవాడనా।
గరిమ సువస్తువులు కానుక ఇచ్చేనంటే। సరుస నీకన్నా నేను సంపన్నుడనా॥

చ॥ మెలగి నీగుణాలకు మెచ్చి సంతోషించేనంటే। జలజాక్ష నే నీతో సరివాడనా।
బలువైన నీపరమపదము గోరేనంటే। వలనైన నీతోడివంతువాడనా॥

చ॥ తాలిమితో నాలో నిన్ను ధ్యానముసేసేనంటే। పాలనుడ నే నీతో సరివాడనా।
యేలితివి శ్రీవేంకటేశ నన్ను గృపతోడ। యీాలీల నీమహిమలు యెరిగేటివాడనా॥